క్లుప్తంగా

దశదిన కర్మకు హాజరైన మాజీ మంత్రి



నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి సురేష్

కొండపి(సింగరాయకొండ): కొండపిలోని స్థానిక అంబేడ్కర్ కాలనీలోని మాజీ డీలర్ యనమద్ది మస్తాన్ దశదిన కర్మ కార్యక్రమంలో మాజీ మంత్రి కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, మండల సీనియర్ నాయకులు బొక్కిసం సుబ్బారావు, యనమద్ది రాయుడు, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి బహూకరణ

టంగుటూరు: మండలంలోని అనంతవరం పంచాయతీ పరిధిలోని అనంతవరం, తాళ్లపాలెం, పసుకుదురు, కేసుపాలెం, తేటుపురం గ్రామాల్లోని అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు అనసూయమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్లేట్లు, గ్లాసులు, నోటు పుస్తకాలు, పలకలను సర్పంచి ఉప్పలపాటి శివరామరాజు చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. ట్రస్టు చైర్మన్ డాక్టర్ కసుకుర్తి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ కసుకుర్తి రాజశేఖర్, మర్రి భాస్కరరెడ్డి, ఉప్పలపాటి సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

15 లోగా దరఖాస్తు చేసుకోవాలి

హనుమంతునిపాడు: పండ్ల తోటల సాగుకు ఆసక్తి ఉన్న సన్న, చిన్నకారు రైతులు ఈ నెల 15వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ కె.లలిత తెలిపారు. 5 ఎకరాల లోపు పొలం ఉన్న సన్న చిన్న కారు రైతులు అర్హులన్నారు. అవసరమైన రైతులు పాస్‌బుక్, 1బీ, అడంగల్ జిరాక్స్‌లు ఇవ్వాలన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 3 అర్జీలు

హనుమంతునిపాడు: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదు పరిష్కార వేదికకు 3 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ కిషోర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ వివాదం పరిష్కరించాలని అర్జీలు వచ్చాయన్నారు. ఏఓ క్రిష్ణారావు, ఎంఈఓ పెద్దిరాజు, ఏఓ గోపీక్రిష్ణా అధికారులు పాల్గొన్నారు.

సచివాలయ మార్పునకు ఎవరు అనుమతిచ్చారు?



సర్వసభ్య సమావేశంలో ఎంపీడీఓను ప్రశ్నిస్తున్న ఎంపీటీసీ నాగమల్లేశ్వరి

జరుగుమల్లి(సింగరాయకొండ): జరుగుమల్లి మండలం నందనవనం సచివాలయాన్ని పాత పంచాయతీ భవనంలోకి మార్చడానికి ఏర్పాట్లు చేస్తున్నారని, రంగులు కూడా వేస్తున్నారని మీరేమైనా అనుమతి ఇచ్చారా అని ఎంపీడీఓ జలజాక్షిని ఎంపీటీసీ నాగమల్లేశ్వరి ప్రశ్నించారు. జరుగుమల్లి ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం ఎంపీపీ బెల్లం నిర్మల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అందరికీ అందుబాటులో ఉన్న గ్రామ సచివాలయ భవనాన్ని మార్చాల్సిన అవసరమేంటని ఎంపీడీఓ సమాధానాన్ని దాటవేశారు. మండలంలోని హాస్టళ్లలో విద్యార్థులకు అవసరమైన వసతులపై నివేదిక తయారు చేయాలని పంచాయతీ రాజ్ ఏఈ శ్రీహరిని ఎంపీడీఓ ఆదేశించారు. సమావేశంలో మండల కో ఆప్షన్ సభ్యురాలు గొడుగు మీరాబి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

అంటురోగాలు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి

మర్రిపూడి: గ్రామాల్లో అంటు రోగాలు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మండల స్థాయి అధికారులపై ఉందని ఎంపీపీ వాకా వెంకటరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డెంగీ, అతిసారం వ్యాధులపై అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలోని గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.వైద్యాధికారులు సీహెచ్ వీరబాబు, నల్లవలపు సుచరిత, విద్యాసాగర్, సీహెచ్‌ఓ నాగేశ్వరరావు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

పొగాకు అత్యధిక ధర రూ.365

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో సోమవారం అత్యధిక ధర కేజీ రూ.365 పలికింది. కె.ఉప్పలపాడు క్లస్టర్ గ్రామాల రైతులు 926 బేళ్లు వేలానికి ఉంచగా వాటిలో 885 కొనుగోలయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 77 బేళ్లు తిరస్కరించారు. కనిష్ట ధర రూ.205, సరాసరి ధర రూ.329.93 పలికింది. వేలంలో మొత్తం 42 మంది వ్యాపారులు పాల్గొన్నారు. 5 రోజుల్లో ఆథరైజ్డ్ పొగాకు కొనుగోళ్లు పూర్తవుతాయని, అనాథరైజ్డ్ రుసుముకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రావల్సి ఉందని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.



కేక్ కట్ చేస్తున్న దద్దాల నారాయణ యాదవ్, పార్టీ శ్రేణులు



రేగిచట్లపల్లెలో వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జ్ దద్దాల, పక్కన ఎంపీపీ, జెడ్పీటీసీ



వెలిగండ్లలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి



పెదయిర్లపాడులో వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు , కార్యకర్తలు

ప్రజల గుండెల్లో వైఎస్సార్



సింగరాయకొండ-బాలయోగినగర్ వైఎస్సార్ ఆర్చి వద్ద జయంతి వేడుకల్లో మాజీ మంత్రి సురేష్



సింగరాయకొండ-మూలగుంటపాడు ఐటీఐ కాలేజీ వద్ద..



సింగరాయకొండ-కందుకూరు రోడ్డు సెంటర్‌లో అన్నదానంలో పాల్గొన్న మాజీ మంత్రి సురేష్

- మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్
- కొండపి నియోజకవర్గంలో ఘనంగా వైఎస్సార్ జయంతి

సింగరాయకొండ: ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన నాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కొనియాడారు. మండల కేంద్రంలోని సోమవారం నిర్వహించిన డాక్టర్ వైఎస్సార్ 75వ జయంతి వేడుకల్లో మాజీ మంత్రి సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాజీ మంత్రి సురేష్ మాట్లాడుతూ.. పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించాలన్న వైఎస్సార్ ఆలోచనా ధోరణి అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అహంకారం, గర్వంతో అధికార పార్టీ నాయకులు అరాచకాలు సృష్టిస్తున్నారని, దీనిని ప్రజాస్వామ్యవాదులు హర్షించలేరన్నారు. కూటమి నాయకులు నెల రోజుల్లో కోట్లాది రూపాయల ఇసుక దోచేశారని ఇప్పుడేమో ఉచిత ఇసుక పాలసీ తెచ్చామని గొప్పలు చెబుతున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా సుందర్‌నగర్, ఐటీఐ కాలేజి సెంటర్, కందుకూరు రోడ్డు సెంటర్, బాలయోగినగర్‌లోని వైఎస్సార్ ఆర్చి వద్ద జరిగిన జయంతి వేడుకల్లో మాజీ మంత్రి పాల్గొని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేయడంతో పాటు పేదలకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, పార్టీ ఎన్నికల పరిశీలకులు రాచగర్ల పిచ్చయ్య యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి, ఎంపీటీసీ పురిణి శ్రీనివాసులరెడ్డి, అంబటి ప్రసాద్, గోళ్లమూడి అశోక్‌రెడ్డి, ఏపూరి శ్రీనివాసులు, యన్నాబత్తిన చిన్నా, సోమిశెట్టి సురేష్, మాలె ప్రకాష్‌రెడ్డి, మిరియం సుధాకర్, మాలె రంగారెడ్డి, షేక్ పటేల్, షేక్ కరీం, షేక్ సుల్తాన్, ఆర్‌ఎంపీ బాలయ్య, మాదాల శంకర్, రాపూరి ప్రభావతి, యనమల మాధవి, చొప్పర వెంకన్న, చుక్కా కిరణ్‌కుమార్, గాదంశెట్టి గుప్తా, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, వాయిల తాతయ్య, వాయిల బుజ్జమ్మ,శేషయ్య, షేక్ గౌస్ భాషా, శ్రీనివాసులరెడ్డి, బల్లెల ప్రభాకర్, మిడసల అశోక్, షేక్ సలీంబాషా, కుంచాల సాయివేణు, కుంచాల రవి, కొక్కిలిగడ్డ హనుమంతరావు, రావినూతల అంకయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ పాలన దేశానికే ఆదర్శం

పొన్నలూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. పొన్నలూరులో వైఎస్సార్ 75వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, మన్నెం చినవెంకటేశ్వర్లు, కర్నా మల్లికార్జునరెడ్డి, నాలి బ్రహ్మయ్య, దాసరి రవి, కాటూరి రంగయ్య, నారపురెడ్డి మహేష్, వెన్నపూస శ్రీనివాసులరెడ్డి, గడ్డం మాల్యాద్రి, గొల్లపూడి రవణయ్య, పెరుగు కోటేశ్వరరావు, ఎస్‌కే రసూల్, చేవూరి పద్మనాభరెడ్డి, ముత్తంగి మహేష్, మెండా శ్రీరాములు, గొడపేరు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కొండపి(సింగరాయకొండ): కొండపిలో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హాజరయ్యారు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద, నూతన సచివాలయం వద్ద డాక్టర్ వైఎస్సార్, రావెళ్ల వెంకయ్య, ఆరికట్ల వెంకటేశ్వర్లు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యకర్తలు, నాయకులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, మండల సీనియర్ నాయకులు బొక్కిసం సుబ్బారావు, అరికట్ల హరినారాయణ, భువనగిరి సత్యన్నారాయణ, మొవ్వ నారాయణ, వైస్ ఎంపీపీ కోటరాజు, మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఆళ్ల శ్రీనివాసరెడ్డి, బచ్చల కోటు, శేఖర్ రెడ్డి, చిన్నబ్బి, సుబ్బయ్య, రమణారెడ్డి, వన్నూరు, కొర్నేలు, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని మిట్టపాలెంలో గ్రామ ఉప సర్పంచ్,గ్రామ నాయకుడు మండవ మాల కొండయ్య ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు గ్రామ నాయకులు భారీ బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. ముందుగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బొక్కిసం సుబ్బారావు, భువనగిరి సత్యన్నారాయణ, సర్పంచ్ బొడ్డు అంకయ్య, మాదాల సుబ్బారావు, గ్రామ నాయకులు రావెళ్ల రమణయ్య, ఈశ్వరరావు, ప్రసాద్, పవన్, వినోద్, ఆదాం తదితరులు పాల్గొన్నారు. కె.ఉప్పలపాడుతో వైఎస్సార్ జయంతి వేడుకలను డాకా పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సురేష్ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం 1000 మందికి అన్నదానం చేశారు.

మర్రిపూడి: మండలంలోని కూచిపూడి, మర్రిపూడి గ్రామాల్లో ఎంపీపీ వాకా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. మర్రిపూడి బస్టాండ్ సెంటర్‌లో భారీ కేక్ కట్ చేశారు. కూచిపూడిలో అల్పాహారం పంచిపెట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు బోద రమణారెడ్డి, సీనియర్ నాయకులు మాచేపల్లి నాగయ్య, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, మాకినేని వెంకట్రావు, సర్పంచ్‌లు కదిరి భాస్కర్, గంగిరెడ్డి రమణారెడ్డి, నాయకులు ఇనుకొల్లు మాదిరెడ్డి, బోనుబోయిన నర్సింహారావు, రావులపల్లి నర్సింహారావు, పులిచర్ల రామిరెడ్డి, ఉస్తేలమూరి బాలచెన్నారెడ్డి, తాళ్ల వెంకటేశ్వరరెడ్డి, జీ చైతన్య, తూగుట్ల నర్సారెడ్డి, దేవరపల్లి కృష్ణారెడ్డి, పల్లకి బసిరెడ్డి, ఇనుకొల్లు వెంకటేశ్వరరెడ్డి, పూనూరి బ్రంహారెడ్డి, పడిదపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతు పక్షపాతి వైఎస్సార్

టంగుటూరు: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి రైతు పక్షపాతి అని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో, బొమ్మల సెంటర్లో, మండలంలోని అన్ని గ్రామాలల్లో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే వల్లూరులో నాయకులు కుందం శ్రీనివాస రెడ్డి, టంగుటూరు బొమ్మల సెంటర్లో పుట్టా వెంకట్రావు, ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాసు, అనంతవరం గ్రామంలో సర్పంచి ఉప్పలపాటి శ్రీనివాసరాజు నివాళులర్పించారు. బీసీడి ఉదయకుమార్, మేదరమిట్ల భరత్‌రెడ్డి, ఉప్పలపాటి సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

జరుగుమల్లి(సింగరాయకొండ): జరుగుమల్లి ఎంపీడీఓ కార్యాలయం సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్ సెంటర్లో జరిగిన జయంతి వేడుకల్లో మాజీ సొసైటీ అధ్యక్షుడు దగ్గుబాటి బూసిరెడ్డి పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, అన్నదానం చేశారు. మారెడ్డి జయరామిరెడ్డి, సర్పంచ్ కె పున్నారావు, మారెడ్డి రాజశేఖరరెడ్డి, పుట్టా అంజిరెడ్డి, దగ్గుమాటి వెంకారెడ్డి, దగ్గుమాటి నరసారెడ్డి, కనపర్తి శేషారెడ్డి, పిన్నిక శ్రీనివాసరావు, చుండూరి శ్రీను, కొండూరి చెంచురెడ్డి, రూబెన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: పేదల జీవితాల్లో సంక్షేమ పథకాలతో వెలుగులు నింపిన మహానేత డాక్టర్ వైఎస్సా రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా స్థానిక కార్యాలయంలో కేక్‌లు కట్ చేసి, అనంతరం వైఎస్సార్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. చైర్మన్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి చేయడమే నిజమైన నివాళి అని కొనియాడారు. అనంతరం పట్టణంలోని కాశిరెడ్డి కాలనీలో సుమారు 300 మందికి చీరలు పంపిణీ చేశారు. ఎస్‌కేర్ మానసిక వికలాంగుల కేంద్రంలో కేక్ కట్ చేసి, చిన్నారులు స్వీట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్య రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితారెడ్డి, ఎస్ మోహన్‌రెడ్డి, సూరసాని నర్సారెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, శ్రీహరిరెడ్డి, శ్రీరాం సతీష్, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు సర్పంచ్‌లు, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పామూరు: రైతు పక్షపాతిగా నిలిచి వ్యవసాయాన్ని పండుగ చేసిన మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. మండలంలోని రేగిచట్లపల్లెలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా నాడు వైఎస్సాఆర్ ప్రజారంజక పాలన అందించారన్నారు. ఆయన తరువాత ఆయన కుమారుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా దేశంలో ఏరాష్ట్రంలో కూడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసి తండ్రికి తగ్గ వారసుడుగా నిలిచారన్నారు. వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు ఏకష్టం వచ్చినా అందుబాటులో ఉండి అండగా నిలుస్తానన్నారు. టీడీపీ మోసపూరిత, అమలు చేయలేని హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కారన్నారు. టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి 250 మంది మహిళలకు మహిళలకు దాతలు తవ్వా విద్యాసాగర్‌రెడ్డి, సంధ్యలు సమకూర్చిన చీరలను మహిళలకు పంపిణీచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్ బాషా, గట్లా విజయనాస్కర్‌రెడ్డి, జె.గోవిందయ్య, కె.వెంకటరత్నం, ఇల్లూరి వెంకట రమణారెడ్డి, ఇల్లూరి సుబ్బారెడ్డి, తవ్వా మాలకొండారెడ్డి, పాలకుర్తి కోటేష్, ఇల్లూరి మోహన్‌రెడ్డి, మూల రమణారెడ్డి, ఉపసర్పంచ్ ఇల్లూరి కొండమ్మ, శ్రీరాం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పామూరు: అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రతి గుండెలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ ఉన్నారని ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్‌బాషా అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతిని సోమవారం పార్టీ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు చాంద్‌బాషా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పామూరుతో పాటు రావిగుంటపల్లె, వగ్గంపల్లె, దూబగుంట్ల, ఇనిమెర్ల, మోపాడు, లక్ష్మీనరసాపురం, బొట్లగూడూరు, అయ్యవారిపల్లె, కంబాలదిన్నె గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పేదలకు అన్నదానం చేశారు. పార్టీ నాయకులు అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, చెనికల శ్రీనివాసులు, గోవిందయ్య, పోలినేని శ్రీను, పి.బాలసిద్ధయ్య, శ్రీరాం శ్రీను, పాలేటి ప్రేం, వి.సింహాద్రి, సూరిపోగు మాల్యాద్రి, ప్రహ్లాద, చల్లా నారాయణ, నీరుకట్టు శ్రీనివాసులు, నక్కా మాల్యాద్రి, కొల్లా రమణయ్య, నీలం వెంకటేశ్వర్లు, మాలెం అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: సంక్షేమ, అభివృద్ధి ప్రదాత, పేదల పాలిట పెన్నిధి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని వెలిగండ్ల, గుడిపాటిపల్లి, అగ్రహారంతో పాటు అన్ని గ్రామాల్లో వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వెలిగండ్ల, గుడిపాటిపల్లి, మోటుపల్లి సర్పంచులు టి.సురేష్, కటికల రిబ్కా, గాలి తిరుపతిరెడ్డి, దాదా లక్ష్మీకుమారి, సింగిల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు పి.నాగేశ్వరరావు, నాయకులు యెలికె రమణయ్య, కె.వెంకట్రామయ్య, గజ్జల వెంకటరెడ్డి, సైకం వెంకటేశ్వరరెడ్డి, సైకం ఏడుకొండలు, చిలకల నారాయణరెడ్డి, మారం వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండలంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నల్లగండ్ల, వేములపాడు, మహ్మదాపురం, గాయంవారిపల్లి, లింగంగుంట్ల హనుమంతాపురం, హాజీపురం గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు సర్పంచులు, ఎంపీటీసీలు నివాళులర్పించారు. మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, సచివాలయాల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, వైస్ ఎంపీపీ కొదమల బెంజి, సర్పంచ్‌లు, సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, భవనం క్రిష్ణారెడ్డి, గాలం రామక్రిష్ణా, బత్తుల నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పేదల మది నిండా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ నిలిచారని జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, సర్పంచ్ బొట్లా చిరంజీవి అన్నారు. సీఎస్‌పురం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సోమవారం వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. తొలుత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరంకేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో మన్నేపల్లి పెద్దన్న, ఈర్ల వీరాంజనేయులు, బత్తుల దేవరాజ్, మితికాల గురవయ్య, మర్రి రామయ్య, సంగిశెట్టి వాసు, ఎస్‌కే.ఖాజా, పెరుగు రమేష్‌బాబు, గురురాజా, వై.ప్రవీణ్, వడా లక్ష్మీరెడ్డి, రుసుం రఫి, షబ్బీర్, సమీర్, సవరం రాజేష్, గాజుల రమేష్, కృపారావు, కొండయ్య, ఎ.రామసుబ్బయ్య, దనెంకుల నగేష్, రాజేష్, మోరం మొరార్జి, వి.నారాయణయాదవ్, పలువురు పాల్గొన్నారు.


బెంగుళూరులో....

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ జయంతి వేడుకలను రెడ్డి సంక్షేమసంఘం, వైఎస్సార్ సీపీ నాయకుడు ముత్యాల నారాయణరెడ్డి కార్యాలయంలో ముత్యాల నారాయణరెడ్డి, భూమిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కె.రమణారెడ్డి, జి.రమణారెడ్డి, చోడా సుధాకర్‌రెడ్డి, తోట అశోక్, శివారెడ్డి, రామిరెడ్డి, పులి మాల్యాద్రిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ భవన్, పెదయిర్లపాడులో వైఎస్సార్ విగ్రహాలకు పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గోపవరపు బొర్రారెడ్డి, ఎంపీపీ అత్యాల జపన్య, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ శీలం సుదర్శనం, యూత్ అధ్యక్షుడు మేకల మాల్యాద్రి, రైతు సంఘ నాయకులు ఉండేల వెంగల్‌రెడ్డి, ఎంపీటీసీ భూమిరెడ్డి కొండారెడ్డి, గుంటగాని భాస్కర్, మైలా రమణమ్మ, ఆరుముల్ల రవి, సర్పంచ్ తాళ్లూరి మరియమ్మ, పాలగిరి బాలిరెడ్డి, మచ్చా మాలకొండయ్య, మోతుకూరి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మండల పరిధిలోని నేరేడుపల్లి, పెదయిర్లపాడు, పిల్లివారిపల్లి గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ పాల్గొన్నారు.


కనిగిరి రూరల్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను స్థానిక వైఎస్సార్ భవన్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. కనిగిరి మాజీ ఎమ్మెల్యే, పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ వైఎస్సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఏఎంసీ చైర్మన్ చింతంగుంట్ల సాల్మన్ రాజు , పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని సుజాత, మాజీ ఎంపీటీసీ తిరుపతయ్య, మన్సూర్, మాజీ సర్పంచ్ యాకోబు, బాలాజీ, కోటి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.




జరుగుమల్లి పోలీస్‌స్టేషన్ సెంటర్‌లో వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బూసిరెడ్డి



టంగుటూరులో వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



జరుగుమల్లి: పాలేటిపాడులో కేక్ కట్ చేస్తున్న పార్టీ నాయకులు



జరుగుమల్లిలో వైఎస్సార్ జయంతి వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి సురేష్



పామూరులో వైఎస్సార్ విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



సీఎస్‌పురంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



హెచ్‌ఎంపాడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ గాయం సావిత్రి



బెంగుళూరులో వైఎస్సార్ చిత్రపటానికి నేతల నివాళులు



వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



పొన్నలూరులో కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి సురేష్



కొండపిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్



మిట్టపాలెంలో కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్



ఉప్పలపాడులో కేక్ కట్ చేస్తున్న మంత్రి సురేష్



మర్రిపూడిలో కేక్ కట్‌చేస్తున్న ఎంపీపీ వాకా వెంకటరెడ్డి